RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 08 ఆదివారం సంపుటి : 28 సంచిక : 288



2లో

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలి

- ఇన్చార్జి ఎరిక్షన్ బాబు

# ఇష్టపడి కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు

- గొప్ప వారిని ఆదర్శంగా తీసుకుని చదివి ఉన్నత స్థానంలో నిలవాలి
- పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లో ఎమ్మెల్యే కందుల




అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 07):

శత వసంతాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత వేదికగా శనివారం తల్లి తండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఇష్టపడి, కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని, ఎందరో గొప్ప నాయకులు, వ్యక్తులు నిత్యం మన కళ్ల ఎదురుగా ఉన్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి చక్కగా కష్టపడి చదివి, ఉన్నత స్థానం లోకి రావాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఉన్నత స్థాయికి వచ్చిన తర్వాత మీ తల్లిదండ్రులకు, గురువులకు, సమాజానికి, చివరగా దేశానికి ఇతోదికంగా సేవ చేయాలని కందుల ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన మెగా తల్లిదండ్రుల సమావేశానికి ముఖ్య అతిదిగా పాల్గొన్న శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ..సమాజం మధ్య సత్సబంధాలు ఏర్పడితే విద్యార్థి మీద అనుకూల ప్రభావం ఏర్పడి చదువులో చక్కగా రాణిస్తారని, ఆ ఉద్దేశ్యంతోనే రాష్ట్ర చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా ఇటువంటి మెగా తల్లిదండ్రుల సమావేశం ఏర్పరిచినట్లు ఆయన పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన మార్కాపురం డివిజన్ సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ మాట్లాడుతూ చక్కని వాతావరణంలో బహు చక్కగా నడుస్తున్న పాఠశాల ఎన్నో పాఠశాలలకు స్పూర్తి అని కొనియాడారు.విద్యార్థులు చక్కటి క్రియేటివిటీ తో వినూత్నంగా ఆలోచిస్తూ సత్ఫలితాలు పొందుతున్నారని, ఉపాధ్యాయులు వారిని అంతే ఇష్టంగా ప్రోత్సహిస్తున్నారని అదే విధంగా ముందు ముందు ఇంకా చక్కగా పనిచేసి ఉత్తమ ఫలితాలు పొందాలని అభిలషించారు. పట్టణ ఎస్ఐ రాజమోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ క్రైమ్ గురించి అవగాహన ఉండాలని,వివిధ రకాల పద్ధతుల్లో రకరకాల మోసాలు జరుగుతున్నాయని, సోషల్ మీడియా అయిన వాట్స్ అప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ , ఆన్ లైన్ గేమ్స్ లాంటి వాటి తో మోసాలు చేస్తారని వాటిపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఇటీవల వాట్స్ అప్ లో ఫోన్లు చేసి బెదిరిస్తూ డబ్బులు గుంజుతున్నారని అటువంటి వాటి పట్ల అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో

2లో

## ఎంఎస్ఎంఈ సర్వే ను వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలి

- కమీషనర్ నారాయణరావు



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 07):

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణం లోని వార్డు సచివాలయం పరిధిలో ఉన్న అన్నీ చిన్న దుకాణాలు మొదలుకొని పెద్ద స్థాయి పరిశ్రమల యొక్క వివరములను ఎం.ఎస్.ఎం.ఈ సర్వే అండ్ సపోర్ట్ యాప్ నందు నమోదు చేయడం జరుగుతుందని కమీషనర్ నారాయణ రావు తెలిపారు. శనివారం నెహ్రూ బజారు,సత్యనారాయస్వామి గుడి ఏరియాలలో జరుగుచున్న ఎం.ఎస్.ఎం.ఈ సర్వే

2లో

# విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలవాలి

- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 07): విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరానికి చేరాలని తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు విద్యను అభ్యసించే పాఠశాలలకు మంచి పేరు తీసుకొని రావాలని ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కోరారు. శనివారం యర్రగొండపాలెం ప్రభుత్వపాఠశాలలలో నిర్వహించిన ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. అందుకే జగనన్న చిన్నారుల విద్యకు పెద్ద పీఠ వేశారన్నారు.పాఠశాలల రూపురేఖలను మార్చి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిలిపారన్నారు. గతంలో కార్పొరేట్ పాఠశాలలకు ర్యాంకులు వచ్చేవని కానీ గడిచిన ఐదేళ్ల కాలంలో ప్రభుత్వ పాఠశాలలు ఫుల్ ప్రైవేట్ పాఠశాలలు నిల్ అన్న రీతిలో నడిచాయి అన్నారు. పాఠశాలలలో విద్యనభ్యసించే విద్యార్థిని విద్యార్థులు సక్రమంగా విద్యను అభ్యసించాలన్నారు. విద్యార్థులకు,తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు మధ్యలో ఒక సాన్నిహిత్యం ఒక స్నేహం ఉండాలని,స్నేహం లేకపోతే విద్యార్థి యొక్క చదువు ఎక్కడికి పోతుందో ఉపాధ్యాయుని యొక్క నేర్పరి తనం ఎలా ఉందో, అర్థం కాదన్నారు. విద్యను బోధించడానికి ఉపాధ్యాయుని యొక్క ఇబ్బందులు ఏమున్నాయో,స్కూల్ అవసరాలు ఏమున్నాయో, విద్యార్థి యొక్క అవసరాలు ఏమున్నాయో వారి విద్య ఏవిధంగా కొనసాగుతుందో తల్లిదండ్రుల సైతం సందర్శిస్తూనే ఉండాలని కోరారు.తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక పరిస్థితి గురించి వారి బిడ్డలపై ఉన్న ఆశ గురించి ఉపాధ్యాయులకు సైతం తెలియజేయాలని అన్నారు.. ఉపాధ్యాయులకు విద్యార్థులకు మధ్యలో ఉండాల్సిన

2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth

08 ఆదివారం , డిసెంబర్ 2024

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలి

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 09): పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా సే నో టు డ్రగ్స్ పోస్టర్ ను అధికారులు, టీడీపీ కూటమి నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు  మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన అలవాట్లు, విద్యను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులే నేర్పాలని, నాణ్యమైన విద్యా విధానాన్ని టీడీపీ కూటమి ప్రభుత్వం అందిస్తుందని గుర్తుచేశారు. నేటి విద్యార్థులే రేపటి ఆణిముత్యాలని వారిని సరైన మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపైనే ఉందని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన మధ్యాహ్న భోజనం, విద్య ప్రమాణాలనుఅందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇష్టపడి కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు

మొదటి పేజి తరువాయి

చిరంజీవి, మున్సిపల్ కమీషనర్ బివియన్ నారాయణ, ఎంఇఓ బి.రాందాస్ నాయక్ , 33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్,  ఎస్ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్,సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలవాలి

మొదటి పేజి తరువాయి

మంచి సావాసానికి ఇలాంటి వేదికలు చాలా ఉపయోగపడతాయని అన్నారు.గత ఐదు సంవత్సరాలు గా మనం గమనిస్తే ప్రభుత్వ స్కూల్స్ లలో స్టేట్ ర్యాంకులు వస్తున్న సందర్భాలు కోకొల్లలని తెలిపారు. స్టేట్ ర్యాంకులు  సంపాదిస్తే  చదివిన పాఠశాలలకు విద్యను బోధించిన జన్మనిచ్చిన తల్లిదండ్రులకు స్వార్థకత చేకూరుతుందన్నారు. చదువు కోవడానికి సరైనటువంటి అనువైనటువంటి వాతావరణాన్ని అందరూ కలిసి నిర్మించాలని కోరారు. భావితరాలకు విద్యార్థులు వారదులుగా నిలవాలని రాబోయే తరాలకు మీరు  ఆదర్శవంతమైన స్థానంలో నిలబడాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలి,ప్రపంచంలో ఉన్నటువంటి గొప్ప ఆధునిక సాంకేతికాన్ని అందిపుచ్చుకోవాలని అన్నారు.ప్రతికుటుంబంలో ఉన్న బాధలు బిడ్డలకు తెలియాల ని ,స్టూడెంట్స్ ఎదుర్కొంటున్న ఇబ్బందులు తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. స్కూల్ లో ఏదైనా తప్పు జరిగిన టీచర్లు సరిగా  విద్యను బోధించకపోయినా  తల్లిదండ్రులకు తెలపాలన్నారు   . అలాగే ఈ సందర్భంగా.స్టూడెంట్స్ కు ఉన్నటువంటి బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. విడుదల చేయకపోతే జనవరి 3 వ తారీఖు నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మేము పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే చంద్రశేఖర్ అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎరిక్షన్ బాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన శాసనాల




అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 07):

యర్రగొండపాలెం నియోజక వర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర టిడిపి పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం, పెద్దారవీడు మండల పార్టీ మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస రెడ్డిలు ఆయనను మర్యాద పూర్వకంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంఎస్ఎంఈ సర్వే ను వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజి తరువాయి

కార్యక్రమాన్ని పురపాలక సంఘ కమిషనర్  డి.వి.యస్.నారాయణ రావు పర్యవేక్షించారు. సర్వే నిర్వహణపై వార్డు సచివాలయ సిబ్బందికి తగు సూచనలు జారీచేసి, వీలైనంత త్వరగా ఎం.ఎస్.ఎం.ఈ సర్వే కార్యక్రమమును పూర్తి చేయాలని ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ యొక్క సంక్షిప్త సమాచారాన్ని ఒక పోర్టల్ నందు నిక్షిప్తం చేయుట కోరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎం.ఎస్.ఎం.ఈ సర్వే అండ్ సపోర్ట్ అనే యాప్ ను ప్రత్యేకంగా రూపొందించిందని, పట్టణ పరిధి లోని వ్యాపారస్తులు మీ యొక్క బిజినెస్ కు సంబందించిన వివరాలను మీ వద్దకు వచ్చు వార్డు సచివాలయ సిబ్బంది వారికి తెలియజేసి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ (ఎం.ఎస్.ఎం.ఈ) సర్వే నమోదు చేయించు కోవాలని కోరారు. ఈ సర్వే ద్వారా అవసరమైన సంస్థలకు స్టాండప్ ఇండియా, సిజిటిఎంఎస్ఈ, పీఎంఈజీపి, పీఎం ఎఫ్ఎంఈ, ముద్ర, పి యం విశ్వకర్మ మొదలైన ప్రభుత్వ పథకాల కింద ఆర్థిక సహాయం అందించడం, సంస్థలకు మార్కెటింగ్ సహాయం అందించడానికి, ఆలస్యమైన ఆర్థిక చెల్లింపుల సమస్యలను పరిష్కారం, అవసరమైన సంస్థలకు జెడ్ ఈ డి, ఐ ఎస్ ఓ 9000, ఐ ఎస్ ఐ మొదలైన నాణ్యమైన ధృవ పత్రాలను పొందడంలో సహాయం చేయడం, అర్హత ఉన్న యూనిట్లకు ఇండస్ట్రియల్ పార్కులు, ఎం ఎస్ ఎం ఈ పార్కులు, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లలో  భూమి ప్లాట్ల కేటాయింపు, విధాన అభివృద్ధి, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకముల అమలు, ఆర్థిక వ్యవస్థలపై అవగాహన కల్పించడం వంటి సహాయ సహకారాలు అందించుట వంటి ప్రయోజనాలు ఉంటాయని, పట్టణ పరిధిలోని వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కమీషనర్ కోరారు.

## కిట్స్  ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మానవతా సేవ కార్యక్రమాలు




అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్7): స్థానిక  కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం మానవత సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా క్రిష్ణ చైతన్య తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ మాట్లాడుతూ పెద్దారవీడు మండలం చెంచుగూడ తండాలోని అనాధ వృద్ధాశ్రమంలో పేదవారికి బెడ్ షీట్స్ పంపిణి,భోజన కార్యక్రమం, తర్లుపాడు మండలం కలుజువ్వలపాడు గ్రామంలో సిరి అనాధ వృద్ధాశ్రమంలో పేదలకు బెడ్ షీట్స్ పంపిణి, భోజన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో  బి ప్రభాకర్,  వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు,  ప్రసన్న మురళి , జే రమణారెడ్డి, ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎ స్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు  పాల్గొన్నారు.



## కొద్దిపాటి వర్షానికే జలమయమైన రహదారులు

అగ్ని న్యూస్,గిద్దలూరు(డిసెంబర్ 07) :

గిద్దలూరు లోని సెయింట్ పాల్ బిఈడి కాలేజ్ సమీపము నందు నివాసం ఉంటున్న చిన్నపాటి వర్షం పడగానే రోడ్లపై భవనాల పక్కల వర్షపు నీరు నిలబడటం వలన విష పురుగులు ఇళ్ల మధ్యలో సంచరిస్తూ ఉన్నాయి అక్కడ స్థానికంగా ఉంటున్న వాళ్ళు బయటికి రావాలి అంటే ప్రాణాలకు పెట్టెలో పెట్టుకొని భయం భయంతో అడుగులు వేస్తూ ఉన్నారు. దయచేసి మా యొక్క కాలనీకి ప్రభుత్వము పంచాయతీ వారు సమస్య మీద దృష్టి పెట్టాలని జనం కోరుతున్నారు.

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే   only soft copy

## పాస్టర్ లకు దుస్తులు పంపిణీ చేసిన ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 07):

పట్టణం లోని మంజునాథ ఫంక్షన్ హాల్ లో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలలో కుటుంబ సమేతంగా పాల్గొని నియోజకవర్గ పాస్టర్ లకు నూతన దుస్తులను అందజేశారు. ఎరిక్షన్ బాబు జన్మదినం సందర్భంగా పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 07):

అనుమలవీడు యం పి పి పాఠశాలలో పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడి వైపు ఒక్క అడుగు కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కూకట్ల బాబురావు, వైస్ చైర్మన్ బొడ్డు సౌజన్య, పిల్లల తల్లి తండ్రులు, ఇతర సభ్యులు గ్రామ టిడిపి జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యామ సంజయ్, రాచర్ల మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ తలపాటి దివాకర్ లు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. యంపి పి హెడ్ మాస్టర్, కే. ఉషా శ్రీ మాట్లాడుతూ పిల్లల చదువులు, ఆటలు, స్పోకెన్ ఇంగ్లీష్ చెప్పటంతో పాటు ఇతర యాక్టివిటీస్ గురించి పిల్లల తల్లి తండ్రులకు వివరించటం జరిగింది. స్కూల్ టీచర్ డి. పుష్పలత, మాట్లాడుతు పిల్లల బంగారుభవిష్యత్తు కోసం తల్లి తండ్రులు పిల్లలు ఏమి చేస్తున్నారు, ఎలా చదువు తున్నారు అని స్కూల్ కు వచ్చి టీచర్స్ ను అడిగి తెలుసు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమానికి పిల్లల తల్లి తండ్రులు హాజరై ప్రసంగించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## ఘనంగా పేరెంట్స్ మీటింగ్







అగ్ని న్యూస్,తర్లుపాడు (డిసెంబర్ 07):

మండలం లోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. అందులో భాగంగా తర్లుపాడు హిందూ పాఠశాలలో పాఠశాల చైర్మన్ ఫిరోజ్ ఖాన్ అధ్యక్షతన, తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్కూల్ చైర్మన్ వెన్నా రాజారామ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకరించారని కృతజ్ఞతలు తెలిపారు. ఎంత మేర పాఠశాల అభివృద్ధికి వచ్చిన విరాళాలు వాటి గురించి తెలిపారు. పాఠశాలలో జరిగే కార్యక్రమాలు విద్యార్థులకు చదువుకు వ్యాయామానికి ఎలా ప్రణాళికలు అమలు చేస్తున్నారో వివరంగా తెలిపారు. అనంతరం తహసీల్దార్ యూ విజయ భాస్కర్ మాట్లాడుతూ పాఠశాల కార్పొరేట్ స్థాయిలో ఉందని విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉండాలంటే మంచి చదువులు చదవాలని సూచించారు. హెడ్ కానిస్టేబుల్ రమేష్ మారక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు.విద్యార్థులు చెడు అలవాట్లకు కాకుండా ఉండాలని బాలికలకు ఈవ్ టీజింగ్ వంటి సమస్యలు ఏమి ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలుజువ్వలపాడు గ్రామం లో గల జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చిలకపాటి సత్యనారాయణ మాట్లాడుతూ వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయి అనే విషయాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రుల తో మాట్లాడారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే చదువు ఎంతో ముఖ్యమని, తల్లిదండ్రులు కూడా పిల్లలు ఎలా చదువుతున్నారు అనే విషయంపై ఎప్పటికప్పుడు దృష్టిసారించాలని, తద్వారా వారు మరింత మెరుగ్గా విద్యలో రాణించేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ హరీష్,తర్లుపాడు మండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సర్పంచ్ పల్లెపోగు వరాలు, గ్రామపెద్దలు పోలేబోయిన ముసలయ్య,టిడిపి నాయకులు గౌతుకట్ల సుబ్బయ్య,ఈర్ల వెంకటయ్య,ఈర్ల కాశయ్య, దొడ్డా సుబ్బారెడ్డి,బిజెపి నాయకులు గాయం లక్ష్మి రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## యం పి పి పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 07):

మండలం లోని దరిమడుగు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎర్రయ్య ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జిపి రామయ్య, ఎస్ఎంసి చైర్మన్ డి సిద్దయ్య, ఎస్ఎంసి మాజీ చైర్మన్ గుమ్మ గంగరాజు హాజరయ్యారు. తదుపరి జరిగిన కార్యక్రమాల్లో విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఐదవ తరగతి విద్యార్థుల తల్లులు గోరంట్ల భూ లక్ష్మి బహుమతి గెలుచు కొన్నారు. తదుపరి విద్యార్థుల తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీని నిర్వహించగా పోటీలో గుమ్మ శ్రీను, దూదేకుల సిద్దయ్య బహుమతి గెలుచు కొన్నారు. వీరికి గ్రామ సర్పంచ్ గౌతమి గోపాల్ రెడ్డి ద్వారా బహుమతి ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు వారి తల్లి తండ్రులు సాంస్కృతి కార్యక్రమాల్లో పాలు పంచు కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏవి నారాయణరావు, ఏ కవిత, ఎస్ నిర్మల, విద్యా కమిటీ చైర్మన్ దూదేకుల సిద్దయ్య, వైస్ చైర్మన్ దమ్ము రాణి, ఎస్ఎంసి సభ్యులు గోరంట్ల నారాయణరెడ్డి, కాటమాల గాయత్రి, చప్పిడి లక్ష్మి, జానపాటి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్ ల పంపిణీ



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 07):

తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు జన్మదినం సందర్భంగా 70 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడులను అందజేశారు. మండలంలోని వీరభద్రపురం టిడిపి యూత్ సభ్యులు ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు వాటిని బహుకరించారు ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకట్రావు, గణేష్,సింహ, చంద్రశేఖర్,భాగ్య రావు చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# దరిమడుగు జడ్పీ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 07): రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలల్లో కొనసాగుతున్న మెగా పేరెంట్స్ మీటింగ్ మార్కాపురం మండలం దరిమడుగు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బట్టగిరి గౌతమి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌతమి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి ఆణిముత్యాలు విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని క్రమశిక్షణతో మెలగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఐఏఎస్ ఐపీఎస్ బ్యాంక్ మేనేజర్లు డాక్టర్లు అయ్యారని మీరు కూడా కష్టపడి చదువుకొని మంచి ఉన్నత స్థాయికి వెళ్లాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పేరిట కుటుంబంలో ఎంత మంది ఉన్నా విద్యార్థులకు ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 15000 రూపాయలు అకౌంట్ లో జమ చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరు కూడా పాఠశాలకి పిల్లల్ని పంపేలాగా చూడాలని ఇంటిదగ్గర ఉండకుండా పాఠశాలకు పంపే ప్రయత్నాలు తల్లిదండ్రులు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సంపంగుల సుబ్బారావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలి




అగ్ని న్యూస్,కొనకనమిట్ల (డిసెంబర్ 07):

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలిచి మంచిపేరు తేవాలని మండల తహసిల్దార్ ఆవుల సురేష్ కోరారు. శనివారం మండలంలోని జడ్పీహెచ్ స్కూల్ లో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారని వారి కష్టాన్ని వృధాగా పోనీయకుండా పిల్లలు కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు తెచ్చుకోవాలని దేశానికి మంచి పేరు తేవాలని సందేశం ఇచ్చారు.ఉద్యోగం తెచ్చుకున్న పిల్లలకు సంబంధించిన కుటుంబం సంతోషంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల జడ్పీహెచ్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ, ఉపాధ్యాయులు, పేరెంట్స్ పాల్గొన్నారు. తహసిల్దార్ వెంట యం ఆర్ ఐ మహదేవ రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ వినోద్, కొనకనమిట్ల వీఆర్వో శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రవర్తన పై తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రభావం తీర్చిదిద్దాలి

- యం ఈ ఓ పి. శ్రీనివాసరావు



అగ్ని న్యూస్,పెద్దారవీడు (డిసెంబర్ 07):

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ఎంఈఓ లు పి శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా సే నో టు డ్రగ్స్ పోస్టర్ ను అధికారులు, టీడీపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.మండల టిడిపి మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణతో కూడిన అలవాట్లు, విద్యను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులే నేర్పాలని, నాణ్యమైన విద్యా విధానాన్ని టీడీపీ ప్రభుత్వం అందిస్తుందని గుర్తుచేశారు. నేటి విద్యార్థులే రేపటి ఆణిముత్యాలని వారిని సరైన మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పైనే ఉందని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన మధ్యాహ్న భోజనం, విద్య ప్రమాణాలను అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు కనకదుర్గ,విద్యా కమిటీ చైర్మన్ గొట్టం శివశంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ బోయిన శివయ్య, టిడిపి నాయకులు జి రామనారాయణ్ రెడ్డి, జి వెంకట్ రెడ్డి, జానపాటి కోటేశ్వరావు, వాయిరి బ్రహ్మ రావు, ఎంపీటీసీ గొట్టం వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy




# నేడు నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమావేశం

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్ 07):

పట్టణంలో వైష్ణవి గార్డెన్స్ లో సోమవారం మధ్యాహ్నం 3గంటలకు యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అధ్యక్షతన నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని యర్రగొండపాలెం మండల పార్టీ అధ్యక్షులు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఉమ్మడి ప్రకాశం జిల్లా రిజినల్ కో ఆర్డినేటర్ కారుమురి నాగేశ్వర రావు, మాజీ శాసనసభ్యులు ఒంగోలు పార్లమెంట్ ఇన్ ఛార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, దర్శి శాసనసభ్యులు జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొంటారని కావున యర్రగొండపాలెం నియోజకవర్గ యం పి పి లు, జడ్ పి టీ సి లు, సర్పంచ్ లు, పార్టీ మండల అధ్యక్షులు, వార్డ్ మెంబర్ లు రాష్ట్ర స్థాయి పదవులు ఉన్నవారు జిల్లా స్థాయి పదవులు ఉన్నవారు సచివాలయ కన్వీనర్ లు గృహ సారధులు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అన్ని విభాగాల అధ్యక్షులు సోషల్ మీడియా కన్వీనర్ లు అందరు ఈ సమావేశములో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# దిల్ రాజుకు శుభాకాంక్షలు తెలిపిన ఎంఎన్ రెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 07):

టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్ రాజు (మన వెలమకుచా వెంకట రమణా రెడ్డి ) కి తెలంగాణ ప్రభుత్వం కీలక పదవి కట్టబెట్టింది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (టి ఎఫ్ డి సి) ఛైర్మన్‌గా ఆయన్ను నియమించారు. ఈ సందర్భంగా మాజీ డి ఆర్ యు సి సి మెంబర్ ఎంఎన్ రెడ్డి శనివారం న ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఆయన జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.





# అభినవ బ్రహ్మ నరేంద్ర మోదీ

- భా.జ.పా పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి

అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 07):

అత్యాధునిక అభివృద్ధికై పరుగులు పెడుతున్న నవ్యాంధ్రప్రదేశ్ కి 8 కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదించడం విషయమని ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు సకల సౌకర్యాలతో విద్యా బోధనకు సర్వ సాంకేతిక హంగులతో ఏర్పాటు చేయనున్న 8 కొత్త కేంద్రీయ విద్యాలయాల ద్వారా 7680 మంది నూతనంగా విద్యను అభ్యాసించుటకు మరియు 504 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశం ఏర్పడబోతుందని భా.జ.పా పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్  పేర్కొన్నారు. అభినవ బ్రహ్మ మాదిరిగా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చల్లని చూపు ద్వారా విద్య అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త శిఖరాలకు చేరబోతుందని పేర్కొన్నారు. అఖండ, అపూర్వ, అద్భుత, ఆదర్శ భారతదేశం భారత దేశం రూపకల్పనకు నరేంద్ర మోదీ తన జీవితాన్ని అంకితం చేశారని ఉద్ఘటించారు ఈ సందర్భంగా అప్పిశెట్టి ఉదయ శంకర్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణానికి ఆంధ్రప్రదేశ్ కి ప్రకటించిన 8 కేంద్రీయ విద్యాలయాల్లో ఒకటి గిద్దలూరు పట్టణానికి మంజూరు చేయించాలని అభిలాషిస్తూ గిద్దలూరు పట్టణానికి కేంద్రీయ విద్యాలయం  సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి సాధించేందుకు కృషి చేస్తామని ఉదయ్ శంకర్ తెలిపారు.విశ్వశాంతికై అనిర్వచనీయమైన కృషి చేస్తున్న మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీనిని త్వరలో సహకారం చేయగలరని విశ్వసిస్తున్నామని ఉదయ్ శంకర్ ఈ సందర్భంగా తెలిపారు.

# వ్యవసాయంలో దళారీ వ్యవస్థను నిర్మూలించాలి




అగ్ని న్యూస్,కొమరోలు (డిసెంబర్ 07):

సత్యసాయి జిల్లా హిందూపురం నుంచి అమరావతి వరకు నవీన్ కుమార్ అనే రైతు ఎడ్ల బండి యాత్ర చేపట్టాడు. ఈ యాత్ర ప్రస్తుతం ప్రకాశం జిల్లా కొమరోలు మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వ్యవసాయంలో దళారీ వ్యవస్థ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని నవీన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువులు, మందులు విపరీతమైన ధరల పలుకుతున్నాయని, రసాయనిక వ్యవసాయం వద్దు సేంద్రియ వ్యవసాయంతో ముందుకు వెళదాం భావితరాలకు మంచి ఆరోగ్యం ఆహారం అందిద్దాం, పల్లెల్లో రోజు రోజుకు తగ్గిపోతున్న వ్యవసాయం, పశు పోషణకు ఉపాధి హామీ పనిని అనుసంధానం చేస్తే రైతులకు మేలు జరుగుతుందని, మొక్కలు నాటండి వృక్షాలను పెంచండి అనే నినాదాలతో యాత్ర చేపట్టారు. కష్టపడి పంటలు పండిస్తే రైతుకు గిట్టుబాటు ధర లేదని అన్నారు. బహిరంగ మార్కెట్లలో కూరగాయలు, నిత్యవసర వస్తువులు అధిక ధరలు పెట్టి ప్రజలు కొంటున్నారని రైతుకు మాత్రం  గిట్టుబాటు ధర లభించడం లేదని అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని కలిసి రైతుల సమస్యలను వెల్లడిస్తానని రైతు నవీన్ కుమార్ తెలిపారు. అలానే అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు రావాలంటే కష్టం కాబట్టి యువత కూడా వ్యవసాయంపై మక్కువ పెంచుకోవాలని అన్నారు. రైతుకు గిట్టుబాటు ధరలు కల్పిస్తే చాలని ఉచిత పథకాలు అవసరమే లేదని నవీన్ కుమార్ అంటున్నారు.



# ఏపీ మోడల్ స్కూల్ లో ఘనంగా మెగా పేరెంట్స్ సమావేశం



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 07):

మండలం లోని మిట్టమీదిపల్లి ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల లో శనివారం మెగా పేరెంట్స్ టీచర్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యార్థుల ప్రగతి గురించి చర్చించారు. వారికి పిల్లల రిపోర్టు కార్డ్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ వైద్యులు రోహిత్ పాల్గొని పిల్లల ఆరోగ్యం అభ్యసనం గురించి జాగ్రత్తలను వివరించారు. తదుపరి తల్లిదండ్రులకు క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బహిరంగ సమావేశం నిర్వహించి పిల్లల అభివృద్ధికి ఏమి చేయాలో వివరించారు. ప్రిన్సిపల్ పాఠశాల ప్రోగ్రెస్ రిపోర్ట్ నివేదిక చదివి వినిపించారు. ఎస్ఎంసి చైర్మన్ సుబ్బారెడ్డి పాఠశాల విద్యార్థుల శ్రేయస్సు కోసం ఏం చేయాలో వివరించారు. తెలుగు ఉపాధ్యాయుడు పాండురంగ స్వామి ప్రతిజ్ఞ తో సమావేశం ముగిసింది. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులకు రుచికరమైన ఆరోగ్యమైన భోజనం అందచేశారు.

# కే జి బి వి లో ఘనంగా మెగా పేరెంట్స్ సమావేశం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 07):

స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం లో ప్రిన్సిపల్ ఎస్ తిరుమల దేవి అధ్యక్షతన  శనివారం మెగా పేరెంట్స్మీటింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ హాజరైబడి వైపు ఒక అడుగు కార్యక్రమంలో భాగంగా జరిగినటు ఆత్మీయ సమావేశానికివిద్యార్థుల తల్లిదండ్రులు అందరూ హాజరవడం సంతృప్తిగా ఉందని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన కల్చరల్ ఎన్సిసి కార్యక్రమాలు తల్లిదండ్రులను అలరించాయిఈసందర్భంగా తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఎం రాజు కోటేశ్వరరావు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది హాజరయ్యారు.




# విద్యార్థి దశ నుంచే సమున్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి





## - ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం ( డిసెంబర్ 07):

పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లలో శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల - ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం యువ నాయకుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు ఆలోచన అని తాను చిన్నప్పుడు మార్కాపురం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలోనే చదివానని ఈ పాఠశాల నుండి ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్ బ్యాంకు మేనేజర్లు, ఇంజనీర్లు, డాక్టర్లు అయ్యారని గుర్తు చేశారు.అందువల్ల పాఠశాల విద్యార్థులు విద్యార్థి దశ నుండే చక్కని క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని ఇప్పటి నుండే ఉన్నత లక్ష్యం ఎంచుకొని దాన్ని సాధించాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులపై ఒత్తిడి పెంచవద్దని వారికి ఇష్టమైన చదువే చదివించాలని తల్లిదండ్రులతో అన్నారు.అప్పట్లో 1994 వ సంవత్సరంలో అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాల్ శర్మ విదేశీ పర్యటన నిమిత్తం ఒమన్ దేశం వెళ్లారని రాష్ట్రపతి గౌరవార్థం సాధారణంగా ప్రోటోకాల్ అధికారులు ఎయిర్పోర్టులో రిసీవ్ చేసుకుంటారని కానీ ఆరోజు ఒమన్ దేశ రాజు రాష్ట్రపతిని రిసీవ్ చేసుకుని తానే స్వయంగా కారు నడుపుతూ రాష్ట్రపతిని తీసుకొని ప్యాలస్ కు వెళ్లారని కారణం అడిగితే ఒమన్ దేశ రాజు పూణేలో కొంతకాలం తన విద్యను అభ్యసించారని అప్పట్లో శంకర్ దయాల్ శర్మ తనకి పాఠాలు చెప్పారని ఆ గౌరవంతోనే తానే ఎయిర్పోర్ట్ కు వెళ్లి రిసీవ్ చేసుకున్నానని అని అన్నారు.అప్పట్లో గురువులకు ఆ రకమైన గౌరవం ఉండేదని గుర్తు చేశారు.ఆర్టికల్ 17ఏ ప్రకారం 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు నిర్బంధ విద్య చట్టం అమల్లో ఉందని తల్లిదండ్రులు ఎవరు పిల్లలనుపాఠశాలకు పంపకుండా ఉండవద్దని అన్నారు.తల్లికి వందనం పేరిట మన రాష్ట్ర ప్రభుత్వం కుటుంబం లో ఎంతమంది విద్యార్థులు ఉన్న ప్రతి ఒక్కరికి సంవత్సరమునకు 15వేల రూపాయలు అకౌంట్ లో జమ చేయడం జరుగుతుందని గుర్తు చేశారు ఉపాధ్యాయుల కొరతతో కొన్ని స్కూళ్లలో డ్రాప్స్ పెరుగుతున్నాయని దాన్ని నివారించేందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా త్వరలో 16800 మందితో భర్తీ చేయటం జరుగుతుందని అన్నారు.ఇటీవల మార్కాపురం పట్టణంలోని బాలికల ఎస్సి హాస్టల్ లో సందర్శించటం జరిగిందని సరైన వసతులు లేవని విద్యార్థులు తన దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత మంత్రితో మాట్లాడి 1 కోటి 10 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు.త్వరలోనే మార్కాపురం పట్టణంలో ఒక బీసీ హాస్టల్ తీసుకురావడం జరుగుతుందని తద్వారా మరింతమంది చదువుకోవడానికి ఆస్కారం కలుగుతుందని తెలియజేశారు.ఈ సందర్భంగా మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ తాను ఏ విధంగా కష్టపడి ఐఏఎస్ సాధించానో విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయా స్కూల్స్ ఉపాధ్యాయులు,విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)